


నవభూమి
పాలమూరు
అనుబంధం
05 ఫిబ్రవరి,2025 బుధవారం పేజీలు:2
www.epaper.navabhoomi.in


## మండల కేంద్రానికి ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్

# నిధులు మంజూరు

◆ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్



**వీపనగండ్ల, ఫిబ్రవరి 5 నవభూమి** వీపనగండ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు రెండు కోట్ల ఇరవై ఏడు లక్షల రూపాయల నిధులు మంజూరు అయినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,,తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో ఎస్సీ ఎస్టీ ప్రజల అభివృద్ధి కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా నిధులు మంజూరు చేయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. వీపనగండ్ల గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి 25 లక్షల రూపాయలు మంజూరు చేయించినందుకు మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎత్తం కృష్ణయ్య, ఎస్ రవీందర్ రెడ్డి, కావలి మహేష్, భరత్ రెడ్డి, గోపి, వైయస్ వెంకటయ్య, ముంత రాజు, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## నియంతలా పరిపాలిస్తున్న

# ప్రధాని మోదీ

**నారాయణపేట, నవభూమి:-** దేశంలోని అన్ని రాష్ట్రాలకు సమానంగా నిధులు అందించి అభివృద్ధిపర్చాలని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రధాని నరేంద్రమోదీ కాలరాస్తున్నారని డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు కుంభం శివకు మార్‌రెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణాకు నిధులు ఇవ్వకుండా ప్రధాని కక్షపూరితంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో పా ర్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్ట ణంలోని సీవీఆర్ బంగ్లా నుంచి చిట్టెం నర్సిరెడ్డి విగ్రహం వరకు ర్యాలీ చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌కుమార్‌రెడి, కుంభం శివకు మార్‌రెడ్డిలు ప్రసంగించారు. ముగ్గురు, నలు గురు ఎంపీలు ఉన్న ఆంధ్ర, బీహార్‌లకు వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయిస్తే రాష్ట్రం లో ఎనిమిది మంది ఎంపీలు, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న కూడా తెలంగాణకు వచ్చింది మాత్రం గుండుసున్నా అని ఎద్దేవా చేశారు. రాష్ట్రం నుంచి అ?ధిక మొత్తంలో పన్నుల రూపంలో కేంద్రానికి వెళ్తున్నా తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వకుండా రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణకు కేంద్ర నిధులు కేటాయించే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి పట్ల బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే మోదీ మెడలు వంచి రాష్ట్రానికి నిధులు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ప్రసన్నకుమారి, నాయకులు శివకుమార్, బండి వేణుగోపాల్, స రాఫ్ నాగరాజ్, కోనంగేరి హన్మంతు, కోట్ట రవీందర్‌రెడ్డి, కాంత్‌కుమార్, శరణప్ప, మహేష్, మనోహర్‌గౌడ్, వకీల్ సంతోష్‌కుమార్, ఎండీ.సలీం, కుర్వమనోజ్, సాయిబాబ తదితరులున్నారు.



## ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి

# క్షీరాభిషేకం

◆ దేశ గతిని మార్చే బడ్జెట్, ప్రజల జేబులు నింపే బడ్జెట్

◆ చిరు వ్యాపారులు,రైతుల్లో ఆనందం

**కల్వకుర్తి, నవభూమి:-** ఊర్కొండ మండల కేంద్రంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బిజెపి మండల అధ్యక్షులు కే రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలోభారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాల్గొని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నూతనంగా పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మధ్యతరగతి, రైతులు,చిరు వ్యాపారులకు అనుకూలమైన బడ్జెట్ ఇది. అన్ని వర్గాలకు అనుకూలంగా ఈ బడ్జెట్ కేటాయించడం దేశ ప్రజలు గర్వించదగిన విషయమని అన్నారు.సాధారణంగా బడ్జెట్ లు.. ప్రభుత్వ ఖజానాను నింపడంపై దృష్టి సారిస్తాయని.. కానీ ఈ బడ్జెట్ మాత్రం ప్రజల జేబులు నింపే అందుకు..వారి పొదుపులను పెంచాలనే ఉద్దేశంతో తీసుకొచ్చినట్లు తెలియజేశారు. ఆయన నరేంద్ర మోదీకి అభినందనలు తెలియజేశారు. అదే విధంగా ఊర్కొండ గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు గోపి కి కొడుకు జన్మించిన విషయాన్ని తెలుసుకొని హాస్పిటల్ కి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోబిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ముచ్చర్ల లక్ష్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, పరుశరాములు, బ్రహ్మాచారి, రాములు,వెంకట్ రెడ్డి, శివ వెంకటేష్,పూర్ణచందర్ రెడ్డి, వేణు నాయక్, శ్రీను,సందీప్,లక్ష్మణ్ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# కుర్మిద్ద తండాలో మృతుడు కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



**కల్వకుర్తి,ఫిబ్రవరి 4,నవభూమి:-** కల్వకుర్తి మండలంలోని కుర్మిద్ద తండా లో నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన ముదురెచ్చ కిషన్ నాయక్ క్యాన్సర్ తో బాధపడుతూ మరణించడం జరిగింది.మృతుడు కిషన్ నాయక్ గురించి దారమోని గణేష్ ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %డ% బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో కిషన్ నాయక్ భార్య శివలీల కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం %డ% తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప్ప సర్పంచ్ శ్రీను నాయక్ ,గ్రామ కమిటి అధ్యక్షుడు హనుమంత్ నాయక్, గౌర్య నాయక్, పెద్ద బీము, సక్రూ,ప్రశాంత, గోపీ , పరమేష్ , లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్

# రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి,ఫిబ్రవరి 4, నవభూమి:-** తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డిఅన్నారు.మాడ్గుల మండలం అందుగుల గ్రామానికి చెందిన లక్ష్మణ్ కి గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారం తో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన31,500/-రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం నాడు అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నిరంజన్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరమళ్ళ సుభాష్ బి ఆర్ ఎస్ నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు..

# స్నేహితునికి ఆర్థిక సహాయం చేసిన స్నేహితులు

**వీపనగండ్ల, ఫిబ్రవరి 5 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన వడ్డే బాలకృష్ణ కూలి పనిచేసుకుంటూ కుట్టుంబాని పోషించేవారు. గత నెలలో అనారోగ్యం కారణంగా మరణించారు.బాలకృష్ణ కుమారుడు శంకర్, పదవ తరగతి (2016-17) బ్యాచ్ కు చెందిన స్నేహితులు విషయం తెలుసుకొని కుటుబానికి అండగ ఉంటామని ఆర్థిక సహాయం చేశారు. భవిష్యత్ లో తమ స్నేహితుని కుటుంబానికీ అన్ని విధాల అండగ ఉంటామని మనోధైర్యం చెప్పారు.



# శ్రీశ్రీశ్రీ డాక్టర్ ఆదిత్య పర శ్రీ స్వామీజీ చేతుల మీదుగా శ్రీశైల మల్లన్న పాట ఆవిష్కరణ

## అక్షయ స్టూడియో డైరెక్టర్ మీసాల రామన్నను అభినందించిన ఆదిత్య పర శ్రీ స్వామీజీ




**వీపనగండ్ల ఫిబ్రవరి 5 నవభూమి** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం బిజ్వారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అంబత్రేయ క్షేత్రంలో శివ కళ్యాణం సందర్భంగా, శివ స్వాముల సమక్షంలో, శ్రీశ్రీశ్రీ డాక్టర్ ఆదిత్య పరా శ్రీ స్వామీజీ చేతుల మీదుగా ఎవరిడిగినారయ్య ఈ జీవితాలను శ్రీశైల మల్లన్న అనే పాటను ఆవిష్కరించడం జరిగిందని, అక్షయ్ రికార్డింగ్ స్టూడియో అధినేత మీసాల రామన్న తెలిపారు. గతంలో అక్షయ రికార్డింగ్ స్టూడియో ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అంబత్రేయ క్షేత్రంలో ముగ్గురమాలుగా వెలిసిన అమ్మవార్లపై చాలా అద్భుతంగా పాటలు రికార్డు చేయడం చాలా సంతోషమని ఆదిత్య పరా శ్రీ స్వామీజీ మీసాల రామన్న ను అభినందించారు. మీసాల రామన్న మాట్లాడుతూ... ఆదిత్య పరా శ్రీ స్వామీజీ ఆశీస్సులతో మొట్టమొదటిసారిగా శివమాలవేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా నాయకులు, శివ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 18 ఫిర్యాదులు

**నారాయణపేట నవభూమి :** ప్రజావాణి కార్య క్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్‌లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి 18 ఫిర్యాదులు అందాయి. అదనపు కలెక్టర్ బెన్ షాలం, ఆర్డీవో రాంచందర్, ఏవో జయసుధ, వివిధ శాఖల అధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకున్నారు.రోడ్డు మరమ్మతులు చేపట్టాలి దామరగిద్ద : మండల పరిధిలోని ఉలిగుండం, అన్నాసాగర్, నర్సాపూర్ గ్రామా లకు వెళ్లే బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ మూడు గ్రామాలను కలుపుకొని దాదాపు పది కిలోమీటర్ల దూరంలో యాన గుంది హైవే వరకు వేసిన రోడ్డు పూర్తిగా దెబ్బ తిందని, ప్రస్తుతం బీటీ ఆనవాళ్లు లేకుండా పోయిందని రోడ్డు పొడవునా గుంతలు, కంకర రాళ్లు ఉండడంతో నడవలేని స్థితి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీటీసీ మాజీ సభ్యులు కిషన్‌రావు, సాయిరెడ్డి, తిరుపతి, దామోదర్‌రెడ్డి, మోహన్‌రాజ్, మల్లేష్, కొండప్ప, వెంకటయ్య, మహేష్ తదితరులున్నారు.



# మంత్రి జూపల్లి చొరవతో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు

## మాజీ ఎంపిటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్



**వీపనగండ్ల, ఫిబ్రవరి 5 నవభూమి** వీపనగండ్ల మండల సగినేనిపల్లి గ్రామానికి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు 15 లక్షల రూపాయల నిధులు మంజూరు అయినట్లు మాజీ ఎంపిటీసీల ఫోరం ఇంద్రకంటి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో ఎస్సీ ఎస్టీ ప్రజల అభివృద్ధి కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా నిధులు మంజూరు చేయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు ఇంద్రకంటి వెంకటేష్, సగినేనిపల్లి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి 15 లక్షల రూపాయలు మంజూరు చేయించినందుకు మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# చిగురిస్తున్న ఆశలు



**గద్వాల, నవభమి :** ఎన్నో ఏళ్లు గా ఎదురు చూసిన గుర్రంగడ్డ ప్రజల చిరకాల కోరిక నెరవేరే సమయం ఆసన్నమైంది. నిబంధనల ప్రకారం స్వప్న కన్‌స్ట్రక్షన్‌ను తొలగించి 60సీ కింద కొత్త కాంట్రాక్టర్ శ్రీనివాసం ఇన్‌ఫ్రా డెవలప్‌మెంటు సంస్థకు వంతెన నిర్మాణ పనులను అప్ప గించారు. కొత్తగా కాంట్రాక్టు తీసుకున్న వారు మూడు నెలల నుంచి పనుల్లో వేగం పెంచేశారు. వంతెనకు 34 పిల్లర్లు అవసరం ఉండగా 26 పిల్లర్ల పనులు పూర్తి చేశారు. ఈ ఏడాది దాదాపు 70శాతం పనులను పూర్తి చేసి వచ్చే జూన్ నాటికి మిగిలిన పనులను పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు సంస్థ ఎండీలు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆరేళ్లుగా నిర్మాణ పనులు నత్తకు నడక నేర్పేవిధంగా సాగాయి. రెండు సా ధారణ ఎన్నికలు పూర్తయిన పనులు మాత్రం ఒక రూపాయికి రాకపోవడంతో దీవిగ్రామ ప్రజలు ఆశ లు వదిలేసుకున్నారు. కానీ అధికారులు కాంట్రాక్ట రును మార్చడం, పనుల్లో వేగం పెరగడంతో వారి లో ఆశలు చిగురించాయి.ఆరేళ్లుగా ఆగుతూ.. సాగుతూ...దీవి గ్రామం గుర్రంగడ్డ ప్రజలు ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసి 2018 ఎన్నికల సందర్భంగా వంతెన మంజూరు చేయించుకున్నారు. ఆ వెంటనే అప్పటి మంత్రి నిరంజన్‌రెడ్డి వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తుమ్మిళ్ల ప్రాజెక్టును నిర్మించే కాంట్రాక్టరే దీనిని కూడా నిర్మించేం దుకు ముందుకు రావడంతో పనులు త్వరగా పూర్తి చేస్తారని గ్రామస్థులు సంతోషపడ్డారు. కానీ ఆరేళ్లుగా పనులు నత్తకు నడక నేర్పే విధంగా సాగాయి. అధికారుల నోటీసులకు కూడా స్పందిం చక పోవడంతో కాంట్రాక్టర్‌ను మార్చాల్సి వచ్చింది.ఏళ్లుగా పుట్టీ ప్రయాణం...గుర్రంగడ్డ గ్రామ ప్రజలు ఏళ్లుగా పుట్టీ ప్రయాణం చేశారు. మారుతున్న కాలంలో ఆ ఊరు యువకులకు పిల్లను ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో పెళ్లిళ్ల భయం పట్టుకున్నది. 2009లో వచ్చిన భారీ వరదలకు తెల్లరాళ్ల గుట్టనే గ్రామస్థులను కాపాడింది. అప్పటి మాజీ మంత్రి డీకే అరుణ నావికాదళం బోటులో వెళ్లి ధైర్యం చెప్పింది. అప్పటి నుంచే వంతెన నిర్మాణానికి బీజం పడింది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వంతెన మంజూరు చేసినా కార్యరూపం దాల్చలేదు. పుట్టీ ప్రయాణం ప్రమాదమని అధికారులు పవర్ బోటును అందించారు. నేటికీ పవర్‌బోటులోనే ప్రయాణిస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. వంతెన నిర్మాణ పనులలో వేగం పుంజుకోవడంతో బయటి ప్రపంచంతో సంబంధాల కోసం ఎదురు చూస్తున్నారు. వచ్చే ఏడాది జూన్ నాటికి పుట్టీ ప్రయాణానికి పులిస్టాప్ పడే అవకాశం ఉంది. 80శాతం పనులను పూర్తి చేస్తాం పాత కాంట్రాక్టు స్థానంలో కొత్తవారికి పనులను అప్పగించాం. వారు పనులను వేగంగా చేస్తున్నారు. దాదాపు పిల్లర్లను పూర్తి చేస్తున్నారు.